అదొక చిన్న పల్లెటూరు. ఆ వూరికి ఎటునుంచి చూసినా అయిదు మైళ్ళ విస్తీర్ణంలో చుట్టూరా కొండలు. ఆ కొండలమధ్య ఆ పల్లె నానుకుని పచ్చని పంట పొలాలు. పురాణ కథల్లో వర్ణించే ప్రకృతి రమణీయకత అంతా అక్కడే ఉందా అనిపిస్తుంది చూసేవారికి.

# మంచిమనిషికి మంచిరోజులు

## ఎస్. సుందరశివరావు

'తురకలపాడు' ఆ వూరి పేరు. ఇది ఒకప్పటి పురాతన పేరు. తరువాత రెండు సార్లు పేరు మారింది. ఊరుకూడా మారింది. ఆ వూళ్ళో ఎన్ని మార్పులొచ్చినా వూళ్ళో మనుష్యులు మాత్రం మారలేదు. వాళ్ళ జీవితాలు మారలేదు. అవినీతికీ, అక్రమానికీ అతీతంగా ఉంటూ వచ్చిందావూరు. నిజాయితీకీ, నిండుదనానికీ "అపర అయోధ్య" అనిపించుకుందా పల్లె. అందుకే కాబోలు "సత్యపురం" అని మారిందా వూరి పేరు.

కాని జ్యోతి శ్శాస్త్ర రీత్యా ప్రతీ ప్రదేశానికీ ఉచ్చదశ, హీనదశ అని రెండు దశలుంటాయన్నది సత్యదూరం కాదు. ఆ వూరికి గడ్డు రోజులొచ్చాయని సూచనగా మూడేళ్ళు సరిగ్గా వర్షాలు పడలేదు. ఊరుచుట్టూ ఉన్న పొలాలు ఎండి బీటలు వేశాయి. ఆ పొలాల్లో దాదాపు సగం వరకూ అచ్యుతానివి. అచ్యుతం ఆ వూరికి మకుటంలేని మహారాజు.

అచ్యుతం ఖచ్చితమైన మనిషి నిజాయితీ విషయంలో మంచి తనానికి మచ్చుతునక అతడు. కాని ఆ రోజు ఉదయం అతనికి దుఃఖం ఆగలేదు—తన "మంచితనానికీ, తన నిస్వార్థానికీ, త్యాగ నిరతికీ, దైవచింతనకీ పరమావధి ఏమిటి?" అనిపించింది. అసలు విషయం తల్లి సుందరమ్మకు తెలియకుండా దాచాడు తనింతవరకూ, ఇక దాచటం అతని వల్ల కాలేదు. దాచి ప్రయోజనమూలేదు.

"మన భూమి అంతా రేపే వేలం వేస్తారమ్మా!" అన్నాడు తల్లితో. అతని గొంతు జీరబోయింది.

పూజ ముగించుకుని అప్పుడే వసారాలోకి వచ్చిం తల్లి సుందరమ్మ దిగ్గుమని పోయింది ఈ మాట విని. తల్లడిల్లి పోయిందావిడ మనసు రాజమాత వంటి సుందరమ్మగారి మనసు బాధతో మూలిగింది. ఎన్ని గాలివానలొచ్చినా పడిపోని వటవృక్షం లాంటి సుందరమ్మ ఈ మాట వినగానే ఒక్కసారిగా దిగాలుపడి పోయింది. ఇక నిల్చోడానికి ఓపిక లేక ఆ ప్రక్కనే వాలుకుర్చీలో కూలబడింది.

"పాట ఎంతవరకూ దేకినా మొన్నమనింటికి వచ్చిన ధర్మపాదంగారే కొనేస్తారటమ్మా."

"ఎవరు ? బొంబాయి నుంచి వచ్చానన్నారూ. అతనేనా ధర్మపాదం అంటే ?"

"అవును. పెద్ద లక్షాధికారి. బొంబాయిలో ఏదో వర్తకం. అంత డబ్బున్న తెలుగు వ్యక్తి ఒకడు బొంబాయిలో ఉంటున్నాడన్న విషయం నా కిప్పుడే తెలిసింది!"

"భూమి చేతిలోంచి పోయాక మనమేమై పోవాలిరా?"

"ఇప్పుడు భూమి మన చేతిలో ఉండి మాత్రం ప్రయోజన మేముందమ్మా ?

"అబ్బాయ్, పెద్దా, నువ్వేమన్నా అను కానీ నాకీ విషయం ఏమీ నచ్చలేదురా పూర్తిగా పొలమంతా పోయాక, మనమేమై పోవాలిరా? పసిదాని విషయం ఏం చేస్తాం ?" అందావిడ వ్యాకులతతో.

"మరేం చెయ్యమంటావమ్మా ? మూడేళ్ళుగా మన భుక్తి కోసం నే చేస్తూ వచ్చిన అప్పులెలా తీరుతాయి? చిన్నారి పెళ్ళిచెయ్యట మెలా? అమ్మాయ్! చిన్నారీ! గ్లాసుడు మంచి నీళ్ళు అందుకో అమ్మా!" స్తంభానికి ఆనుకుని దీర్ఘాలోచనలో పడిపోయాడు అచ్యుతం.

"అబ్బాయి, పెద్దా, ఇక భరించలేనురా ! ఎన్నిగాలివానలొచ్చినా తట్టుకు నిలబడ్డాను నీ చేయూతతో—కాని ఈసారి ఈ గొడ్డలిపెట్టు నీ మెడ మీదే పడబోతోంది కర్కశంగా. ఇక తట్టుకో లేను నాయనా ! ఇక నాకు ఓపిక లేదు ఆ భగవంతుడి మీదే భారం వేసి ఊరుకుందాం. ఇంతకంటే మనం చెయ్యగలిగేది లేదు..." బాధగా నిట్టూర్చిందావిడ.

"భగవంతుడు!! ఎక్కడమ్మా దేవుడు ? దేవుడనేవాడే ఉంటే ఇలా ఉంటాయా మన బ్రతుకులు? ఇంత అధోగతికి వచ్చే వాళ్ళమేనా మనం ?" మొట్టమొదటి సారిగా కొడుకు కళ్ళలో ఎర్రజీరలు చూసిందావిడ—

"ఇంద నాన్నా! మంచి నీళ్ళు" నీళ్ళ గ్లాసు అచ్యుతానికి అందించింది శాంత.

శాంత ఇచ్చిన మంచినీళ్ళు తాగి ఇంట్లోంచి కదిలాడు అచ్యుతం. అలవాటు ప్రకారం అతని కాళ్ళు పొలం వేపు సాగినయ్.

అక్కడ తను చేసేదేమీ లేదని తెలుసు తనకి. అయినా పొలంలో ప్రవేశించి అదే దనగా అటూ, యిటూ కలియదిరగ సాగాడు తను. ఇంకొద్ది రోజుల్లో అది పరహస్తగతం కాబోతోంది. ఎండ, బీటలు వారిన ఆ భూమి నుండి మట్టి తీసి ఆ 'క్షేత్ర లక్ష్మి'ని ఉద్దేశించి "ఎందుకు తల్లీ —నా మీద నీ కింత ఆగ్రహం?" అనుకున్నాడతను. అతని హృదయం చితికి పోతోంది. కన్నీళ్ళు జల జలా రాలాయ్.

ఎందుకు తనమీద పగతీర్చుకుంటున్నాడో భగవంతుడు అర్థం కాలేదతనికి. తెలిసి తెలిసి తనే తప్పూ చెయ్యలేదు. చాతనైనంత వరకూ ఒకరికి 'మంచి' చేస్తూనే వచ్చాడు తానింత వరకూ. అయినా, ఏమో. పొరపాటునైనా తానెప్పుడైనా ఏ తప్పైనా చేశాడేమో అన్న భ్రమతో ఓసారి గతంలోకి వెళ్ళాడు అచ్యుతం —

* * *

జానకి తన ప్రాణం. కాదు—ప్రాణంకన్న మిన్నగా ప్రేమించాడామెను. వివాహం కూడా నిశ్చయ మయింది. ఇక రెండు మూడు నెలల్లో తనకూ, జానకికీ ఆ మూడు ముళ్ళూ పడిపోను. కాని ఆ స్వల్ప కాలంలోనే తనకి తీరని అన్యాయం జరిగింది... తన గుండెల్లో చిచ్చురేగింది. చిచ్చుపెట్టిన వాడింకెవడో అయ్యుంటే వెంటనే వాడి గొంతు నులిమేసి చంపేసి ఉండేవాడేతను! కాని ... కాని వాడు తన స్వంత తోబుట్టువు. తన తలిదండ్రుల ముద్దుల కొడుకు—తన తమ్ముడు వాడు !...

తమ్ముడి పక్షపాతి తన తండ్రి. వాడిని ఎంతో పెద్దవాడిని చెయ్యాలని ఆయన సంకల్పం. అందుకే వాడిని పెద్ద చదువులకని ఇంగ్లండ్ పంపాడాయన. వాడి తెలివి తేటలకి మురిసిపోతూ తన తల్లితో అనేవాడాయన— "వాడు గవర్నరవుతాడే!" అని. కండలు దేరిన తన శరీరాన్ని మాత్రం వ్యవసాయానికి అప్పగించాడు తన తండ్రి. తన చెమటా, నెత్తురూ ఈ మట్టికే అంకితం చెయ్యమన్నాడాయన! కాదు, శాసించాడు. తనకి చాలా కష్టమని

పించింది. కానీ అతను తన తండ్రి! — అందుకే కిమ్మనలేదు తను—

ఆ రోజు ఇంగ్లండ్ నుండి ఊడిపడ్డాడు తన తమ్ముడు శేఖర్. "చిన్నాడొచ్చాడు, చిన్నాడొచ్చాడు! ..." అని పెద్ద సంబరమే చేశారు తన తలిదండ్రులారోజు. తనూ పొంగి పోయాడు. తమ్ముడు "పెద్ద చదువు" చదువు కొచ్చాడని నిజంగా తను ఉబ్బి తబ్బిబ్బ య్యాడు! "మరెవరూచదవలేనంత గొప్ప చదువు" తన తమ్ముడే చదువుకొచ్చాడని ఊరంతా దండోరా వేసుకొచ్చాడు తను ఎంతో గొప్పగా—

వాడు ఇంగ్లండ్‌లో ఆరేళ్ళు ఉండి వచ్చినా వాడిలో గమనించదగ్గ మార్పేమీ రాలేదు. విదేశంలో చదువుకుని వచ్చాడన్న గర్వం కాని, అతిశయంగాని వాడిలో తలఎత్తలేదు. ఎప్పటి లాగే రబ్బరుబంతిలా గెంతుతూ, చలాకీగా కబుర్లు చెబుతూ, నలుగుర్నీ నవ్విస్తూ అతి త్వరలోనే వాడు మళ్ళీ ఈ పల్లెటూ రి వాతావ ణానికి అలవాటు పడిపోయాడు.

వాడెంత చురుగ్గా ఉన్నా వాడిలోని దర్జా, ఆ రీవీ చూసి ఆశ్చర్యపోయాడు తను. వాడు నడుస్తూంటే ఒక రాకుమారుడు నడుస్తు న్నట్టుండేది! వాడు నవ్వితే ముత్యాలొలికి నట్టుండేది! మెరిసే అందమైన కళ్ళతో, నొక్కు నొక్కుల జుట్టుతో, నలగని దుస్తు లతో తెల్లగా 'దొరబాబు' లా మెరిసిపోయే "వాడు నిజంగా తన తమ్ముడేనా!" అనిపించేది తనకి...


"ఎవర్రా అన్నయ్యా, ఈ అమ్మాయి?" అన్నాడు శేఖర్.

"జానకిరా, మన జోగారావు మామయ్య గారమ్మాయి. జ్ఞాపకం లేదూ, చిన్నప్పుడు మనతో దాగుడు మూతలాడేది!" అన్నాడుతను సిగ్గు తెరలలోంచి శేఖర్‌నే చూస్తున్న జానకిని ఉద్దేశించి—

"ఓ. జానకా? మన జానకే? ఎంతలా మారిపోయిందోయ్! బాగున్నావా జానకీ?"

సమాధానంగా అందమైన చిరునవ్వు ఒలి కించింది జానకి—

**ఆ రోజు సాయంత్రం—పొలం పని ముగించు కుని కూలీలందరూ ఎవరిదారిన వాళ్ళు పోయాక తనూ ఇంటిదారి పట్టాడు.**



**ఆ వాళ తెలియని ఉత్సాహంలో ఉన్నాడు** తను. హృదయమంతా 'తన జానకే' నిండి ఉంది. ఆ శుభగడియ ఏంతవేగం వస్తుందా అని ఎదురు చూస్తున్నాడు తను. మనో నేత్రం ఎదుట తనూ—తన జానకీ, ఎన్నో సుందర దృశ్యాలు ఊహించుకుంటూ నడక సాగిస్తున్నాడు తను! ఎన్నో మధుర స్వప్నాలు రోజూ కంటూనే ఉన్నాడు. ముఖ్యంగా ఆ రోజు—ఆ రోజల్లా "తనూ – తన జానకీ" ఇదే ఆలోచన! "తన జానకి" అదే మంత్రో చ్చారణ!

"నా డ్యూటీ అయింది" అన్నట్టు పడమటికొండల చాటుకు తప్పుకుంటున్నాడు సూర్యుడు. కొంగలు కలకలా రావంచేస్తూ బారులు బారులుగా ఎటో పోతున్నాయి. పిల్లలు ఏడుస్తాయని కాబోలు, వేగంగా, గాభరాగా గూళ్ళకు చేరుకుంటున్నాయి పక్షులు. 'మేమున్నాము నీకు అండగా' అన్నట్టు చుట్టూరా ఆ కొండలు. ఎంతో రీవిగా పొలాల గట్లలోంచి పారుతున్న నీటి గలగలతో లయబద్ధంగా మలయమారుతం — ఆ ప్రకృతి శోయగానికి ముగ్ధుడవుతూ నడుస్తున్న తనకి అల్లంత దూరంలో చెట్ల చాటున ఒక జంట కనబడింది.

తీరా దగ్గరకువెళ్ళి చూసేసరికి — తన కాళ్ళకింద భూమి కంపించి నట్టయింది! శిలాప్రతిమే అయ్యాడు తను! మొదట తన కళ్ళని తానే నమ్మలేక పోయాడు!!...

వాళ్ళు తనని గమనించలేదు అసలు వాళ్ళీ లోకంలో ఉంటేగా అప్పుడు!

'తనది' అనుకున్న జానకి శేఖర్ కౌగిలిలో ఉంది!—

భగ్నమంది తన హృదయం. ఇక ఆ దృశ్యం చూడలేక రెండు చేతుల్తోను కళ్ళు కప్పేసుకున్నా డొక్కసారి. చితికి, చివికి ముక్కలు పడిపోయింది తన గుండె! ... రోదించింది తన మనస్సు!... తన గుండెను పిండిచేశారు వాళ్ళిద్దరూ !!...

'ఆమె'... ఆ స్త్రీ – జానకి! తను ప్రాణంగా ప్రేమించిన జానకి ఇక 'తన జానకి' మాత్రం కాదు...


'వాడు' ఆ నీచుడు వాడు మాత్రం తన తమ్ముడు!— వాడి కౌగిలిలో ఆమె! వాడు... వాడు తన తమ్ముడు కాదు ... సుగ్రీవుడి భార్యను అపహరించిన వాలి వాడు!!

రు. 15/-లలోనే రేడియో



నూ క్రొత్త స్కీము క్రింద మీరు బ్యాటరీ సెల్సుతో పని చేసే మీడియం వేవ్ పాకెట్ ట్రాన్సిస్టర్ పొందగలరు. పార్టులు జపాన్‌లో తయారుచేయబడినవి. సంగీతం, వార్తలు వగైరా వినండి ఉత్తమంగా పని చేస్తుంది. పోస్టేజీ రు. 3/— వి పి పార్శిలు కొరకు వ్రాయండి. అమోదించబడకపోతే వెల వాపసు చెయ్యబడగలదు. ఇంగ్లీషులో వ్రాయండి
BUNTY RADIOS (B. 19)
DURGIANA, AMRITSAR.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు—17




# మంచిమనిషికిమంచిరోజులు

ఛీ... కోపంతో దాదాపు పిచ్చివాడయ్యాడు తను —

"జానకీ! శేఖర్ !!—" గర్జించాడు తను సింహంలా —

అనుకోని ఈ హఠాత్సంఘటనకి అదిరి పోయారిద్దరూ — లేచి నిలబడబోతూ ఆ అదిరిపాటుకు తుళ్లి పడబోయారు, తనని చూసి బెదిరిపోయింది జానకి.

కోపంతో అరిచాడేగాని తనేం చెయ్య గలడు? ఏమిటి చేస్తే తన గుండెల్లో మంటలు చల్లారుతాయ్?

సిగ్గుతో, అవమానంతో, "ద్రోహం చేశావా?" అన్న అనుమానంతో కుమిలి పోయింది జానకి. కళ్ళతోనే క్షమాభిక్ష నర్థిం చిందామె.

భయంతో నిలువెల్లా కంపించ సాగాడు శేఖర్.

"వెనుక పోటుగా వెన్నులో బల్లెంపోటు పొడుస్తావనుకోలేదు జానకీ!..." అని మాత్రం అన్నాడు తను. తన కళ్ళలో నీళ్ళు తిరగటం గమనించారు వాళ్ళిద్దరూ.

"నన్ను క్షమించు అన్నయ్యా. నువ్వేశిక్ష విధించినా సరే అనుభవించడానికి సిద్ధంగా ఉన్నాను. కాని జానకిని మాత్రం నా నుండి దూరం చెయ్యకు! ..." అన్నాడు శేఖర్ దీనంగా.

ఇక వాడినేమంటాడు తను? ఏమనగలడు? ఏమని ఏంలాభం?—

"ఏమని ఏంలాభంరా తమ్ముడూ? 'నాది' అనుకున్న వస్తువును నువ్వు ఎగరేసుకు పోయావు. ఇది నా దురదృష్టం. అంతే.—"

"అన్నయ్యా క్షమించు. నన్ను క్షమించ న్నయ్యా. జానకిని నువ్వు ప్రేమించావని నాకు తెలియదు." అంటూ తన కాళ్ళమీద పడ్డాడు శేఖర్.

"లే శేఖర్, ఇది నువ్వు తెలిసి చేసిన తప్పు కాదులే!" లేవనెత్తాడు తను తమ్ముణ్ణి — "కిందటి జన్మలో నే చేసిన పాపానికి ఫలితం అయుంటుందిది. కాని నాకు ఓ మాటియ్యి జానకిని ప్రాణప్రదంగా చూసుకుంటానని మాట ఇయ్యి అంతే నే కోరేది!" చెయ్యి జాపాడు తను.

శేఖర్ వాగ్దానం చేశాడు —

"నన్ను క్షమించు అచ్యుతం. నీ హృదయాన్ని గాయపరిచాను. ఒకటి మాత్రం చెప్పదల్చుకున్నాను. నిజం ఎప్పుడూ చేదుగానే ఉంటుంది. అయినా చెప్పక తప్పదు. నీకు మాత్రం నేను మనసివ్వలేదు. నన్ను నమ్ము!..." అంది జానకి చీర చెంగుతో కళ్ళు తుడుచుకుంటూ.

ఇక తనేం జవాబు చెప్పగలడు? ఆ చేదు నిండిన నిజాన్ని మ్రింగలేక అవాక్కయాడు తను. వ్యధిత హృదయంతో ఏడ్చాడు తను!

"ఓడిపోయాను! జీవితంలో తొలిసారిగా ఓడిపోయాను జానకీ!" అనగలిగాడు తను అతికష్టంమీద.

శేఖర్‌తో జానకి వివాహం అయిపోయింది.

కాని తను చేసిన వాగ్దానం నిలబెట్టుకో లేదు శేఖర్. వాడి నిజస్వరూపం అందరికీ క్రమక్రమంగా తెలిసొచ్చింది. ఇంగ్లండ్‌లోనే అనేక దురభ్యాసాలకు అలవాటు పడ్డాడువాడు. వాడొట్టి చవట చిత్తుడన్న విషయం అందరికీ త్వరలోనే తెలిసిపోయింది! వ్యాపారం మిషతో నాన్నగారి దగ్గర్నుంచి డబ్బు గుంజి మద్రాసు వెళ్లి సకల దుర్వ్యసనాలకూ డబ్బు దారాళంగా తగలేశాడు.

నాన్నగారికి తీరని ఆశాభంగం కలిగించాడు వాడు. వాడిలా తయారౌతాడని ఆయన కలలో కూడా ఊహించలేదు. కృంగి పోయా రాయన.

పాపం జానకి గొంతుకూడా కోశాడు వాడు. ఆ అమాయకురాలిని మాయచేసి, మత్తు పెట్టి వలలో వేసుకుని చివరకు చిత్తక్షోభకు గురి చేశాడు వాడు! ఆమెను నిర్లక్ష్యంచేసి ఆమె జీవితం నరకం చేశాడు.

మద్రాసులో వాడు చేసిన అప్పులకు ఈ ఒక్క పొలంతప్ప నాన్నగారి దగ్గరున్న దంతా అయిపోయింది హారతి కర్పూరంలా.

ఏదో హత్యకేసులో ఇరుక్కున్నాడని పోలీసులు వాడికోసం గాలించడం మొదలెట్టారు. తరువాత వాడు పరారీ అయ్యాడని తెలిసింది. అప్పుడు జానకి గర్భవతి. వాడిలా తయారయ్యాడని మనోవ్యధతో కుమిలి పోయింది. తనకు జరిగిన అన్యాయం గురించి ఎవరితో మొరబెట్టుకుంటుంది? మనో వ్యాధితో కుమిలి, కృశించి, శల్యమైన జానకి ప్రసవించిన రెండో రోజునే కన్ను మూసింది... అక్కడితో ఆమె అధ్యాయం ముగిసింది! ఆమె మరణం తనకొక గొడ్డలి పెట్టే అయింది.

అప్పటికే మంచాన ఉన్న నాన్నగారికూడా

# దేవుడు మళ్ళీ మనుషుల్ని మోసంచేశాడు

ఎస్. వి. బాలసుబ్రహ్మణ్యం.

దేవుడు మనుషుల్ని మళ్ళీ మోసంచేశాడు
దివిలో గంధర్వగానం వెగటేసిందట
మన మాధుర్యగానం పై మనసైనదేవుడు
మనల్ని మళ్ళీ మోసం చేశాడు
మన మేష్ట్రుర్ని ఎత్తుకు పోయాడు.
దివినుండి భువికి దిగి వచ్చిన
గంధర్వ పారిజాతం నేడు
గగన కుసుమమయింది
ఏం? త్యాగరాజు, తాన్‌సేన్‌లు
నాకలోకంలో మూగ పోయారా ?
మా గాన రాజును ఎత్తుకెళ్ళావ్ ?!
ఇన్ని కోట్లమంది ఉసురు నీకు
తగలక పోతుందా
ఏం? విధాతవంటే ఏం ?

నీ తలరాత ఇదే అయినప్పుడు
నువ్వుమాత్రం ఏం చేయగలవు !
మేష్ట్రరూ! దేశాన్ని సంగీత మయం
చేయాలనుకున్నారు పాటల బడి పెట్టి,
మరి— ఇన్నికోట్లమందిని మూగవోయేట్లు
చేయడానికి మనసెలా ఒప్పిందండీ!
నాకంటూ మిగిలిన వరం ఒక్కటే
మీరు చేసిన చివరి పాటను పాడే
అదృష్టాన్ని పొందటం —
ఇన్నాటి దాకా మీరు తినివదిలిన
మెతుకులు తిన్నాం
ఈ రోజు నుంచి మీ ఎంగిలి ప్రసాదమే
మహాభాగ్యంగా తలిచి తింటాం!
పాడుతుంటాం !!.

"ఏమో, ఆలోచించటానికే భయంగా ఉంది బాబూ!" అంది సుందరమ్మ కూర మరింత అతని విస్తట్లో వేస్తూ.

"నేనొకటి చెప్తాను చేస్తారా?"

"ఏమిటి?" అన్నట్టు చూశారతని వేపు తక్కిన ముగ్గురూ.

"నాకెవ్వరూ లేరు. నా ఆస్తికి వారసు లంటూ ఎవ్వరూ లేరు. ఈ అమ్మాయిని నాతో పంపండి. ఈమె బాధ్యత నేనుతీసుకుంటాను. ఈ పిల్లని నాకంటి రెప్పలా చూసుకుంటాను. తగిన వాడినిచూసి, చేసి ఇద్దర్నీ నా దగ్గరే అట్టేపెట్టుకుంటాను."

ఆ ముగ్గురూ ఆశ్చర్యపోయారు. నిశ్శబ్దంగా ఉండిపోయారందరూ. మౌనంగానే భోజనాలు ముగించారు.

శాంత దీర్ఘాలోచనలో పడిపోయింది.

"నాతో బొంబాయి వస్తావా ?" అని ఇందాకా అతనన్న మాటలు కేవలం హాస్యాని కన్నవి కావని ఇప్పుడర్థమైందామెకు. నిజానికి తను బరువే అయిపోయింది వీళ్లకు. ఆ మాట వాళ్ళనలేరుగాని తనకిమాత్రం తెలీదా? పాపం నాన్న ఎంతలా బాధపడుతున్నాడో! నాన్నమ్మ ఎంత క్రుంగి పోతోందో లోలోపల! ఆమాత్రం తను గ్రహించలేదా? కాని వీళ్లను వదిలి ఉండ తనే! అమ్మో!...

"ఛీ!" అటువంటి ఆలోచన తన మెదడు లోకి వచ్చినందుకు తనను తనే మందలించు కుంది శాంత.

## మంచిమనిషికిమంచిరోజులు

(9వ పేజీ తరువాయి)

"ఏమిటలా ఆలోచిస్తున్నావు శాంతా! దా, కూర్చో భోంచేద్దాం" సుందరమ్మ పిలుపుతో ఉలిక్కిపడింది శాంత.

* * *

"నేనడిగిన దానికి జవాబు చెప్పారు కారు" అన్నాడు ధర్మపాదం.

"అంటే..."

"అదే, శాంత విషయం"

"కాస్త ఆలోచించుకో నివ్వండి !"

"ఇంకా ఆలోచనేమిటండీ అచ్యుతం గారూ? నా మాట విని ఈ పిల్లను నాతో పంపండి. ఇంతకంటె మీరు మాత్రం చేయ గలిగేదేముంది? శాంత సుఖసంతోషాలు మీకి మాత్రం కావా ?"

"అది సరే...కాని..." అంటూ తల్లివేపు చూశాడు అచ్యుతం—

"ఒరే, పెద్దా, అలాగే చెయ్యిరా. ధర్మ పాదంగారి దయవల్ల ఈ పసిపిల్లయినా సుఖ పడుతుంది. దానికి ఇక్కడేముందిరా రేపు, మనతో వచ్చే కష్టాలుతప్ప !"

"నాన్నమ్మా !" ఇంచుమించు గావుకేక పెట్టింది అక్కడే ఉండి వింటూన్న శాంత. "నాన్నమ్మా, ఇన్నాళ్ళూ పెంచి పెద్ద చేసిన మీకు ఇప్పుడు బరువైపోయానా ? నాన్నా, చెప్పు నాన్నా, నువ్వుకూడా..."దగ్గుత్తికతో గొంతు జీరబోయింది.

"అవునే, బరువైపోయావే నన్ను కాలకు రాలా! మాతో ఉండి ఏంబావుకుంటావే ? నువ్వు మాకొద్దే! ఈ కొంపలో నువ్వుండ టానికి ఎంత మాత్రం వీలులేదే. పో. నువ్వు మా నుంచి దూరంగా పోవే! నువ్వుపో!!..." ఆవేశంగా అరిచింది సుందరమ్మ. కాని కన్నీళ్లని ఆపుకోలేక పోయిందావిడ. అచ్యుతం నిర్ఘాంతబోయాడు—

"నాన్నమ్మా... నాన్నా, చూడు నాన్నా నాన్నమ్మ ఎలా అంటూందో! నాన్నమ్మా నిజంగా నీ మనసులోంచి వచ్చే మాటలేనా ఇవి ? నాన్నా చెప్పు నాన్నా... నువ్వు కూడా నన్ను పొమ్మంటున్నావా ? నిజంగానే నన్ను వెళ్ళగొట్టేస్తారా ? మిమ్మల్ని ఇద్దర్ని వదిలి నేనెలా బతికేదినాన్నా ? నన్నువదిలి మీరు మాత్రం ఉండగలరా ? ఏదీ, నా ముఖం చూసి చెప్పు నాన్నా, నన్ను పొమ్మంటావా ? నిజంగానేనా ?"

అవాక్కయారు సుందరమ్మా, అచ్యుత మూనూ.

"లేదమ్మా, నిన్ను వదులుకోలేను చిట్టి తల్లీ ! నిన్ను వదిలి ఉండలేనమ్మా!" శాంతను కౌగిలించుకొని ఏడ్చేశాడు అచ్యుతం.

సుందరమ్మ శాంతను అక్కున చేర్చు కుంది

కొరడా దెబ్బ తిన్న వాడిలా అయిపో యాడు ధర్మపాదం. శాంత నిర్ణయం అతనికి ఆశనిపాతమే అయింది. అతని కళ్ళలో నీళ్ళు తిరగటం ఎవరూ గమనించలేదు.

"అమ్మాయ్, శాంతా, బొంబాయిలో నా ఆఫీసుకి అర్జెంటుగా ఉత్తరాలు రాయాలి. ఒంటరిగా కూనుని రాసుకోవటానికి అను వుగా ఏదేనా గది చూపించు" అన్నాడు ధర్మ పాదం.

వెంటనే అచ్యుతమే కలుగజేసుకున్నాడు. "అయ్యో, ఎంత మాటండీ, అంకంత ఈ కొంపలో మీకు గదే లేదనుకున్నారా ? రండి ఇలా దయచెయ్యండి" అంటూ అతన్ని ఒక విశాలమైన గదిలోకి తీసుకుపోయాడు.

"ఇదే మీ మకాం. మీ యిష్టమొచ్చినంత కాలం మీరుండొచ్చు ఈ గదిలో" అతన్ని ఒంటరిగా వదిలి అక్కణ్ణుంచి కదిలాడు అచ్యుతం.

ఆ మర్నాడు ప్రాతఃకాల సమయం. అలవాటు ప్రకారం తనే మేలుకొలిపేవాడు

# గొంతు లేని గోడు

**—ఆచార్య ఆత్రేయ**

నా కవితకు కంఠం పోయింది!
నా మాటలకు మాట పడిపోయింది!
నా ఊహల పలుకులను
తేనె చినుకులుగా చిలికిన
దివ్య గాత్రం క్షణమాత్రంలో
దివంగత మైంది!

తెలుగు నాట నా పాటలను
ప్రతి నోటి మాటగా మార్చిన
గాంధర్వం గగనకుసుమం మైపోయింది!
మృత్యు శీతల హస్తం సోకగానే
మూగ పోయింది!
ఇంక నేనేం వ్రాసినా
ఎవరు పాడినా ఏముంది?
ఘంటసాలా! గాన కళాల వాలా!
నేను చూడలేదు, చూడలేను
నువ్వు లేని నీ వదనాన్ని!
నేను చూడలేదు, చూడలేను
నిప్పువత్తులకు పంపి
ఆ మృత్యువు నాహ్వానించిన
ఆ పంచ భూతాల గేహాన్ని!
కర్మ సంచిత దేహాన్ని!
అందులో ఏముంది — అది వట్టిబొంది
నేడు మాలలు వేసినా
రేపు వంటలు తింటాము!
కానీ నువ్వు వుంటావు
నిన్ను మేమనుదినం వింటాము
నీ గొంతును మాలో గొణుక్కుంటూ
దాని అంతు తెలియక అవులిస్తుంటాము.
నిన్ను స్మరిస్తూ నీ మరణాన్ని విస్మరిస్తాము!
అందుకే నువ్వమరుడవు!
నువ్వే కాదు —
నీ స్వరంతో — నీ గానామృత రసంతో
నా లాంటి కవుల నెందరినో
అమరులను చేశావు!
మా మాటలకమృతం పోశావు
అవి అఖిలాంధ్ర ప్రజలాలపించుకునే
గీతలుగా సంగీతాలుగా
అందించావు — అందరిలో నిండావు!
అందుకే నువ్వు "అమరుడవు"
కనపడకుండా వినపడటం
నాకలవాటు చేశావు
కన్నీళ్ళు కళ్ళకే గానీ
చెవుల కడ్డు రావు
అందుకే నువ్వు అమరుడవు!
ఈ పాడు లోకానికెన్ని
మేల్కొలుపులు పాడావు
ఈ రాతి గుండెల కెన్ని
రాగాలు నేర్పావు
గొంతునే బంగారు గని చేసి
కోరినవారికి లేదనక
త్రవ్వి త్రవ్వి దానం చేశావు!
పదివేల పై చిలుకు
పాటలంటే మాటలా
నీ గాత్రం పలికిన మంత్రాలు,
మాధుర్యాలు!
మాకు నువ్విచ్చి వెళ్ళిన వరాల వరాలు!
పాట పాటకు ఒక వూట
ఆయుర్దాయాన్నదనంగా
బ్రహ్మయ్య నీకివ్వగలిగితే
ఇంకెన్నేళ్ళుండే వాడివి
ఈ మృత్యువు తలదన్నే వాడివి!
కాని దేవుళ్ళివ్వరు
వాళ్ళు పట్టి పిసినిగొట్లు
మానవులంటే వాళ్ళకు కనుకుట్టు
అందుకే —
ఉన్నట్టుండి పోయావు
పోయినా వున్నట్టే వున్నావు
ధ్వని ఉండేంతవరకూ వుంటావు!

అచ్యుతం. ఉదయాన్నే ఆ చల్లనివేళ కాస్త దూరం నడవటం అతనికి అలవాటు. ధర్మపాదాన్నికూడా తీసుకువెళ్ళాలనే కోరిక కల్గిందతనికి. ధర్మపాదం గది దగ్గరకెళ్ళి తలుపు తోశాడు.

తలుపు తోసిన అచ్యుతం ఖాళీగది చూసి నిర్ఘాంతబోయాడు! మంచంమీద ధర్మపాదం లేడు! మంచంమీద సరిగ్గా మధ్యకి తోలు పెట్టె ఉంది. దానిమీద ఓ కాగితం. ఏదో రాసి ఉంది దానిమీద.

ధర్మపాదం వ్యవహారమూ, అతను మంచం మీద ఆ పెట్టె ఉంచిన-తీరూ చాలా చిత్రంగా తోచాయి అచ్యుతానికి — కుతూహలం కొద్దీ మంచం దగ్గరకెళ్ళి ఆ పెట్టె మీదున్న ఉత్తరాన్ని తీసి చూశాడు. అది ధర్మపాదం రాసిన ఉత్తరం. గబగబ ఆత్రుతగా చదవసాగాడు.

అన్నయ్యా —

నా ఉనికి నీకు తెలియనివ్వ కూడదనుకున్నాను. అందుకే వేషం బాగా మార్చాను కాని "పరాయివాడి" సొమ్ము తినుకోవనే భయంతో నా నిజస్వరూపం బయటపెట్టేశాను మరి! మంచంమీది పెట్టెలో ఇరవై వేల రొక్కం ఉంచాను. వేరే మూడు లక్షలకి చెక్కురాసి ఉంచాను నీపేర. అది కూడా పెట్టెలోనే ఉంది. ఇదంతా ఎలా సంపాయించానో, ఇన్నేళ్ళూ ఎలా జీవించానో చెప్పదల్చుకోలేదు అనవసరం కూడా.

నేను చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం లేదని తెలుసు అయినా నా సంతృప్తికోసం నీకు సహాయం చేద్దామనీ, నా బిడ్డను తీసుకుపోదామనీ (స్వార్థంతో) వచ్చాను. కానీ—

భగవంతుడు ఎవరికి తగిన శిక్ష వాళ్ళకు విధిస్తాడు. ఆనాడు 'నీది' అనుకున్న నీ ప్రేయసిని మాయచేసి అపహరించాను. కాని ఈనాడు నాకేం జరిగిందో చూశావుగా! 'నాది' అనుకుని కొండంత ఆశతో నేనొస్తే — నా కన్న బిడ్డనే నాకు కాకుండా చేశాడు దేవుడు.

మంచి మనిషివి నువ్వు అన్నయ్యా! నీ మంచితనం ఊరికనే పోదు. అందుకే భగవంతుడు నన్ను పంపేడేమో! ఈ రోజు నుండీ నీకు మంచి రోజులు ఆరంభం!—

నాగురించి చింతించకు. వెతకటానికి ప్రయత్నించకు. ఎంత తమ్ముడినైనా పుణ్యాత్ముడివైన నీ ఎదురుగా ఉంటూ జీవించే అర్హత నాకులేదు. నీ తమ్ముడినని చెప్పకునే అర్హత ఎప్పుడో పోగొట్టుకున్నాను. అందుకే ఎలా వచ్చానో, అలాగే వెళ్ళిపోతున్నాను. నా చిట్టితల్లికి కలుషితమైన నా జీవితం గురించి చెప్పకు—ఇదే నే కోరేది!

వస్తా, శలవు.
నీ తమ్ముడు, శేఖర్"

ఒక్క ఉదుటున గదిలోంచి బయటకు పరుగెత్తాడు.

"తమ్ముడూ, శేఖర్!" గట్టిగా అరుస్తూ పిచ్చివాడిలా పరుగు తీశాడచ్యుతం—

తమ్ముడి జాడలేదు—"తమ్ముడూ, శేఖర్! తమ్ముడూ శేఖర్!!" అంటూ గట్టిగా అరుస్తూ అలా ఎంతదూరం పరుగెత్తాడో పాపం. అతని అరుపు మాత్రం ఆ కొండల మధ్య ప్రతిధ్వనించింది!—